వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు

24 నుంచి సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి వెల్లడి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కొడవటూరు శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం ఆలయం వద్ద ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు, పాలకమండలి డైరెక్టర్లు, సిబ్బందితో కలిసి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ నాలు గు రోజుల పాటు సిద్ధేశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు, ఆగ్నిగుండాలను గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు, పాలకమండలి డైరెక్టర్లు, డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి సలహాలు, సూచలనతో దిగ్విజయంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. తాగునీరు, విద్యుత్, లైటింగ్, వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. భక్తులకు కాలక్షేపం కోసం ఒగ్గుకథలు, కోలాటం ఆటలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి డైరెక్టర్లు మంతపురి రాములు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బాల భాస్కర్, తిరుపతిరెడ్డి, కీసరి రమేశ్, సత్యనారాయణ, శివరాములు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, భిక్షపతి, రాజయ్య, రామకృష్ణ, ఆలయ అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది గంగం భానుప్రకాశ్‌రెడ్డి, నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న రాజేందర్

18న రైల్వే కార్మికుల సమస్యలపై దీక్ష

చిల్పూరు, ఫిబ్రవరి 16 : రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న సికింద్రాబాద్‌లో నిరాహార దీక్ష చేస్తున్నట్లు ఎన్ఎంయూ కాజీపేట బ్రాంచి కార్యదర్శి ఇల్లందుల రాజేందర్ అన్నారు. ఆదివారం పెద్దపెండ్యాల, నష్కల్ రైల్వేస్టేషన్ల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కొన్నేళ్లుగా అదనపు పని భారంతో రైల్వే కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టే దీక్షలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కార్మికులు చిలుక శ్రీనివాస్, ఆవుల కుమార్, కనకరాజు, కుమారస్వామి, వినయ్, పిడుగు శ్రీను, నగేశ్, కవిత పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

పాలకుర్తి, ఫిబ్రవరి 16: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని లయన్స్‌క్లబ్ బాధ్యుడు డాక్టర్ మాచర్ల భిక్షపతి అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హజరా, జనగామలోని ఆయుష్మాన్ హాస్పిటల్స్ సంయుక్తంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై సరైన అవగాహన లేక అనేక మంది అకస్మికంగా మృతి చెం దుతున్నారని తెలిపారు. దీనిని నివారించేందుకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గౌతంరెడ్డి, ఆపర్ణ, గౌతమి, నీరజ, లయన్స్ క్లబ్ సభ్యులు కల్వల భాస్కర్‌రెడ్డి, కారుపోతుల వేణు, నారగోని ప్రభాకర్, జంపాల ఆంజయ్య, బజ్జూరి వేణుగోపాల్, కారుపోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

పాలకుర్తి, ఫిబ్రవరి 16: ఆక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గూడూరుకు చెందిన ఎండీ వలీపాషా రేషన్ బియ్యం కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం పోలీసులు తనిఖీ చేసి వలీపాషా ఇంట్లో నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా రేషన్ బి య్యం కొనుగోలు చేసినా, వీటి తో వ్యాపారం చేసినా కేసులు న మోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని కొన్నె గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కొన్నె గ్రామానికి చెందిన బడేకోలు రమేశ్‌రెడ్డి పక్షం రోజుల క్రితం కుటుంబ సమస్యల కారణంగా గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు రమేశ్‌రెడ్డిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ని మ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం సాయంత్రం రమేశ్‌రెడ్డి మృతి చెందగా మృతదేహాన్ని ఆదివారం కొన్నెకు తీసుకొచ్చారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. రమేశ్‌రెడ్డి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

పాలకుర్తిలో ఆర్టీసీ బస్సును ఢీకొని నుజ్జునుజ్జయిన సిమెంట్ లారీ



లారీ ఢీకొనడంతో దెబ్బతిన్న తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు

అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

- డ్రైవర్ నిర్లక్ష్యంతో పాన్‌షాప్‌లోకి దూసుకెళ్లిన వైనం..
- పది మంది ప్రయాణికులకు గాయాలు
- పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఘటన

ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులు

పాలకుర్తి, ఫిబ్రవరి 16: డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తు ఫలితంగా లారీ అతివేగంతో వెళ్తూ ఆర్టీసీ బస్సును ఢీకొని పాన్‌షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో పది మంది ప్రయాణికులు గాయపడిన ఘటన ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఓవర్ లోడ్‌తో ఉన్న సిమెంట్ లారీ నల్లగొండ నుంచి పాలకుర్తి మీదుగా స్టేషన్ ఘన్‌పూర్‌కు వెళ్తున్నది. ఈ క్రమంలో తొర్రూరు డిపో నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సును మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అతివేగంగా వెళ్తూ ఢీకొంది. డ్రైవర్ అదుపు చేయలేకపోవడంతో లారీ పాన్ షాపులోకి దూసుకెళ్లింది. దీంతో పాన్‌షాపు నిర్వాహకుడు, రోడ్డుపై ఉన్న వారు భయంతో పరుగులు తీశారు. ఈ దుర్ఘటనలో బస్సులో పయాణిస్తున్న పది మంది గాయపడ్డారు. బాధితుల్లో మండలంలోని వావిలాలకు చెందిన నారబోయిన యాకమ్మ, నారబోయిన కొమురయ్య, ఆనపర్తి చిలుకమ్మ, ఆనపర్తి వెంకటయ్య, ఆనపర్తి సోమయ్య, బిగ్గోజు నాగరాణి, శ్రీరాముల రాజేశం, ఈరవెన్ను గ్రామానికి చెందిన దుంపల గౌరమ్మ, కొడకండ్ల మండలం రేగులకు చెందిన కొత్త పద్మారెడ్డి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టె గ్రామానికి చెందిన వేల్పుల శ్రీకాంత్ ఉన్నారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. స్వల్ప గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు, తీవ్రంగా గాయపడిన వారిని జనగామలోని ఏరియా దవాఖానకు అంబులెన్స్‌లో తరలించారు. లారీ డ్రైవర్‌నిర్లక్ష్యం, నిద్రమత్తు ఫలితంగా దుర్ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. దీంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మరోవైపు పాన్‌షాప్‌లోకి దూసుకెళ్లిన సిమెంట్ లారీని జేసీబీ సాయంతో ఎస్సై పవన్ కుమార్ గంట పాటు శ్రమించి బయటికి తీశారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. నవీన్ విలేకరులతో మాట్లాడుతూ పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో విశాలమైన రోడ్లు ఉన్నందున వాహనాలు అతివేగంతో వెళ్తున్నాయన్నారు. పోలీసులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు.

ప్రాణాలతో బతికి బయటపడ్డా..

– నంద్యాల రాహుల్, పాన్‌షాప్ నిర్వాహకుడు

అతివేగంతో వస్తున్న లారీని చూడగానే మృత్యువు దూసుకొస్తున్నట్లు అనిపించింది. భయంతో చనిపోయాననుకున్నా. ఏం చేయాలో తెలియక అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని షాప్‌లో నుంచి పరుగులు తీశా. లారీ షాప్‌లోకి దూసుకొచ్చింది. సుమారు గంట సేపటి తర్వాత షాక్ నుంచి తెరుకున్నా. పోలీసులు వచ్చి జేసీబీ సాయంతో లారీని తీశారు. షాప్ ముందున్న బైక్‌లు, టాటా ఏస్ వాహనం తుక్కుతుక్కయ్యాయి. భారీగా ఆస్తి నష్టం జరిగింది.

జనగామలో పాదాచారులపైకి తీసుకెళ్లిన కారు : ఏడుగురికి గాయాలు

జనగామలో బీభత్సం సృష్టించిన కారు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. పాదాచారులపైకి దూసుకెళ్లడంతో ఏడుగురికి గాయాలయ్యాయి. జనగామ అర్బన్ ఎస్సై రాజేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్‌కు చెందిన గాజులపాటి లక్ష్మణ్ తన స్నేహితులు రాకేశ్, ఆరీఫ్, సురేశ్‌తో కలిసి కారులో జనగామలోని ఓ వేడుకల మందిరంలో జరిగే బర్త్‌డే పార్టీకి హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి సూర్యాపేట రోడ్డు మార్గంలో వెళ్తుండగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఏడుగురు పాదాచారులపైకి దూసుకెళ్లింది. దీంతో బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న కల్పనకు కాలు విరగ్గా, మేరీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రాకేశ్, శ్రావణ్‌తోపాటు మరో ముగ్గురుకి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను చికిత్సనిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. మద్యం మత్తులో కారులో ఉన్న కారులోని యువకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానికులు వారిని చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారు డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

నూతన వధూవరులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం



దేవరుప్పులలో వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో ఆదివారం పెదమడూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గనుపాక బక్కయ్య కుమారుడు నరేశ్ వివాహం మానసతో జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించి కానుకలు అందించారు. దేవరుప్పులలో బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి యాదిగిరి–ఉపేంద్ర దంపతుల కుమారుడు వినయ్‌కుమార్ వివాహం శ్రావ్యతో జరుగగా ఎర్రబెల్లి నూతన జంటను ఆశీర్వదించి కానుకలు అందించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు ఏల సుందర్, చిత రవి, గండిపల్లి యాకయ్య, తీగల సత్తయ్య, పానుగంటి గిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లా

ఎమ్మెల్యే పల్లా, మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆశీర్వాదం

చిల్పూరు : మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కూతురు వివాహం ఆదివారం హైదరాబాద్‌లోని నార్సింగిలో జరిగింది. వధూవరులు కీర్తన– వెంకట్‌సాయిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు ఆకుల కుమార్, పసునూరి మహేందర్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ పాల్గొన్నారు.

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 16 : జనగామ పట్టణంలోని బాణాపురం వద్ద నిర్మిస్తున్న హైవే బైపాస్‌పై అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20 రోజులకు చేరాయి. ఆదివారం దీక్షలను ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయకుంటే ఈ ప్రాంత ప్రజలతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలందరూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్కడ అండర్ పాస్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిద ప్రశాంత్, పందిళ్ల కల్యాణి, గౌసియా, నజియా, వెంకటలక్ష్మి, బాబు, కోటయ్య, మానస, మల్లమ్మ పాల్గొన్నారు.

నేడు జనగామలో మెగా రక్తదాన శిబిరం

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 16 : జననేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్, రక్తనిధి కేంద్రం సంయుక్తంగా జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను లయన్స్ క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ డీ లవ కుమార్‌రెడ్డి, కన్న పరశురాములు, రీజియన్ చైర్మెన్ కలువల భాస్కర్‌రెడ్డి, జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, డాక్టర్ పీ నాగేశ్వర్‌రావు హాజరవుతారని వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

అంతరిస్తున్న జానపద కళలకు జీవం పోయాలి

దేవరుప్పులలో ర్యాలీగా వెళ్తున్న జానపద కళాకారులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 16: అంతరించి పోతున్న కళలకు జీవం పోయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డుగ్రహీత గడ్డం సమ్మ య్య, రంగస్థల కళాకారుడు, జాపపద పరిశోధకుడు డాక్టర్ అరూరి సుధాకర్ అన్నారు. జానపద కళలకు ప్రోత్సాహం అందించాలని కోరుతూ మండల కేంద్రంలో ఆదివారం వివిధ గ్రామాలకు చెందిన కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అయ్యప్పస్వామి యువ కళాక్షేత్రం ఆధ్వర్యంలో కల్చరల్ ఫెస్టివెల్ నిర్వహించారు. చిం దు, మందెహెచ్చుల, శారద కథలు, ఉగ్గు కళాకారులు, డప్పులు, కోలాటాలు చెక్కభజనలు, బుడగజంగాల కళాకారులు వంద మందికిపైగా హాజరై మండల కేంద్రంలో వివిధ వేషధారణలతో ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద కళలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అనంతరం ఆయా కళాకారులను వేర్వేరుగా అయ్యప్ప కళాక్షేత్రం–కల్చరల్ ఫెస్టివెల్ నిర్వాహకుడు కళ్యాణ్ ఘనంగా సన్మానించారు. ఒగ్గు డోలు కళాకారుడు నోములు వేణు, మందెహెచ్చుల కళాకారుడు చంద్రమౌళి, బుడగజంగాలు శారద కథల కళాకారుడు సిరిగిరి జాలయ్య, డప్పు కళాకారుడు లక్ష్మణ్ బృందం ఆధ్వర్యంలో ప్రదర్శనలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో చిందు కళాకారుడు గడ్డం సోమరాజ్, శ్రీవేణు, అంబటి సోమయ్య, చింత పరుశరాములు పాల్గొన్నారు.

హద్దురాళ్లు ఏర్పాటు చేసి న్యాయం చేయాలి

రెవెన్యూ అధికారులకు బాధిత రైతు వినతి

డ్యాంక్లుమెంట్లు చూపుతున్న రైతు పగిడిపల్లి ఎల్లయ్యగౌడ్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 16 : తన భూమిలో అక్రమంగా సాగు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధిత రైతు పగిడిపల్లి ఎల్లయ్యగౌడ్ రెవెన్యూ అధికారులను కోరారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని అక్కపల్లిగూడానికి చెందిన రైతు పగిడిపల్లి ఎల్లయ్యగౌడ్ ఇదే గ్రామానికి చెందిన పగిడిపల్లి గోపయ్య వద్ద సర్వే నంబర్లు 1376, 405లోని 5.22 ఎకరాల భూమిని 2004లో కొనుగోలు చేసి 2009లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. 2022లో గోపయ్య చనిపోగా అతడి అల్లుడు పొగాకు సోమయ్య 2022లో 405 సర్వేనంబర్‌లో నాలుగు ఎకరాలను యార రాజుకు విక్రయించాడు. ఇదే సర్వే నంబర్‌లో ఎల్లయ్యగౌడ్‌కున్న 20 గుంటల వ్యవసాయ భూమిలో యార రాజు అక్రమంగా చేస్తున్నాడు. దీనిపై గతంలో రెవెన్యూ, పోలీసుల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ నెల 14న సాగు చేసిన పంటలను ఎల్లయ్యగౌడ్ ధ్వంసం చేశాడు. దీంతో యార రాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఈ నెల 15న తనను దుర్భాషలాడడమేగాక మా ఇంట్లో మట్టిపోశాడని, దీనిపై తాను100 సమాచారం ఇవ్వగా పోలీసులు విచారణ చేపట్టారని ఎల్లయ్యగౌడ్ పేర్కొన్నారు. యార రాజు కంటే ముందే తాను భూమిని కొనుగోలు చేశానని, పహణీ, పట్టా పాస్ బుక్ ఉందని వివరించారు. ఇప్పటికైనా యార రాజు తన పట్టా పాస్ బుక్ ప్రకారం ఏ సర్వే నంబర్‌లో భూమిని కొనుగోలు చేశారో అందులోనే ఉండాలన్నారు. అవసరమైతే మరో సర్వే చేయించుకుని తన భూమిలోకి రావొద్దని ఎల్లయ్యగౌడ్ కోరారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించి హద్దులు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 : మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారని ఎస్సై హమీద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో అక్రమంగా ఇసుక మాఫియా దందా కొనసాగుతుందనే సమాచారం మేరకు పోలీసులతో గస్తీ నిర్వహించామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల వివరాలను తెలుసుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్సై తెలిపారు. ఇసుక తరలించిన ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

సుబేదారి, ఫిబ్రవరి 16 : హనుమకొండలోని ఎన్జీవోస్ కాలనీలో ఆదివారం ఓ ఇంట్లో పేకాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి రూ.5,610, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. పేకాడుతూ పట్టుబడిన వారిలో ఎన్జీవోస్ కాలనీకి చెందిన కొండా కృష్ణప్రసాద్, పనకంటి పవన్‌రెడ్డి, పల్లె రాజేశ్వర్ రెడ్డి, గొల్లపల్లి చిరంజీవి, వడ్డేపల్లికి చెందిన పల్లా ప్రశాంత్ కుమార్, కనుకదుర్గ కాలనీకి చెందిన చెన్న విజయ్, లక్ష్మీనగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

కేసీఆర్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఆయన మొక్క నాటారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వృక్షార్చనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, నాయకులు గుర్రం ఏసుబాబు, గుండె మల్లేశ్, గుర్రం శ్రీను పాల్గొన్నారు.

నేడు బచ్చన్నపేట, తరిగొప్పలలో వేడుకలు

బచ్చన్నపేట/తరిగొప్పుల, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను బచ్చన్నపేట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పింగిళి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రాల్లో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ఆయా మండలాల్లోని ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, అన్ని గ్రామాల పార్టీ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

లింగంపల్లిలో వాలీబాల్ ఆడుతున్న యువకులు

లింగంపల్లిలో వాలీబాల్ పోటీలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకుని మండలంలోని లింగంపల్లిలో బీఆర్ఎస్ నేత చాప భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు కుందెన బాలరాజు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామాల్లోని చెరువులు గోదావరి జలాలతో కళకళలాడాయని అన్నారు. నేడు అదే చెరువుల్ల